**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ : 08-2-2026** **సమయం18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. జిల్లాలను రద్దు చేసే ఆలోచన లేదని, పునర్ వ్యవస్థీకరణ పై అన్ని జిల్లాల ప్రజలతో చర్చించిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
2. మున్సిపాలిటీల్లోని అర్హులైన నిరుపేదలకు త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.
3. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు జరపడంలో ఘోరంగా విఫలమవుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు.
4. రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదాలపై సమగ్ర విచారణ జరపాలని బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు అన్నారు.

....................................................

**సీఎం జిల్లాల రద్దు**

జిల్లాలను రద్దు చేసే ఆలోచన లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన-ప్రగతి బాట' సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేయాలంటే ప్రజలతో చర్చించే చేస్తామన్నారు. భూపాలపల్లి జిల్లా కొనసాగుతుందన్నారు. కొందరు అవాస్తవాలను ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. సింగరేణి కార్మికుల వల్లే ప్రజాప్రభుత్వం అధికారంలో ఉందన్నారు.

........డెస్క్

**పొంగులేటి - ఇందిరమ్మ ఇండ్లు**

మున్సిపాలిటీల్లోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గ్రామాల్లోని అర్హులైన నిరుపేదలకు రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లను ఏప్రిల్ లో మంజూరు చేస్తామన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన-ప్రగతి బాట' సభలో మంత్రి మాట్లాడారు. పట్టణ ప్రాంతాల్లోని కొన్ని సర్వే నంబర్ల సమస్యలను ప్రభుత్వం శాశ్వతంగా పరిష్కరించబోతోందని ప్రకటించారు. ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను అమలు జరుపుతుందని, రాబోవు రోజుల్లో పట్టణాల ప్రగతి కోసం ప్రత్యేక చర్యలు తీసుకొనబోతుందని అన్నారు. ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ పథకాలకు పంచాయతీ ఎన్నికల్లో మద్దతిచ్చినట్లుగానే మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రభుత్వాన్ని దీవించాని కోరారు.

............ డెస్క్

**భట్టి విక్రమార్క – ఖమ్మం**

గత బీఆర్ ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఇళ్లు, ఇంటి స్థాలాలు, కనీసం రేషన్ కార్డులను కూడా ఇవ్వలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అంతకు ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేక గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ కాలనీలను నిర్మించిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ సారధ్యంలోని ప్రజా పాలన ప్రభుత్వం ఊరూరా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని, పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు సన్న బియ్యం సరఫరా చేస్తుందని అన్నారు. సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని, పురపాలక సంఘాల్లో అభివృద్ధిని కాంక్షించే వారు ప్రజా పాలనతో పని చేయించుకొనే వారిని గెలిపించుకోవాలని కోరారు.

**సౌండ్ బైట్ – భట్టి విక్రమార్క**

............పిటిసీ – ఖమ్మం

**బండి సంజయ్ – కరీంనగర్**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే పన్నులు పెంచుతారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్‌లోని చొప్పదండిలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ఎవరి మాటలు బీజేపీ అభ్యర్థుల్ని గెలిపిస్తే దిల్లీ నుంచి నిధులు తీసుకొస్తానని అన్నారు. కాంగ్రెస్ – బీఆర్ ఎస్ పక్షాలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు.

......... పిటీసీ – కరీంనగర్

**సీతక్క – భువనగిరి**

మున్సిపాలిటీల అభివృద్ధి ప్రజా పాలన ప్రభుత్వంతోనే సాధ్యమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసైయ సీతక్క అన్నారు. ప్రజా ప్రభుత్వంతో పని చేయించుకొనే వారినే పురపాలక సంఘాల్లో గెలిపించుకోవాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ రోజు భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రచార సభల్లో మంత్రి పాల్గొన్నారు. ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఆయా వార్డులను అన్ని విధాల అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణాల అభివృద్ధిని విస్మరించారని, కనీసం తాగునీటిని కూడా సరిగా అందించలేక పోయారని ఆరోపించారు. జిల్లాలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు 210 కోట్ల నిధులను మంజూరు చేశామని తెలిపారు.

.......... పిటీసీ – భువనగిరి

**శిఖా గోయల్ - హైదరాబాద్**

నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)లో జరిగిన అగ్ని ప్రమాదం నేపథ్యంలో కొందరు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆ సంస్థ డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆమె ఈ రోజు మీడియాతో మాట్లాడారు. నిన్న ఉదయం జరిగిన అగ్ని

ప్రమాదంలో ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్, ట్రెనింగ్ హాల్‌తో పాటు లైబ్రరీ, హెచ్ఆర్డీ రూమ్‌కు మంటలు వ్యాపించాయని శిఖా గోయల్ తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారన్నారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. అగ్ని ప్రమాదానికి గత కారణాల పై దర్యాప్తు జరుగుతుందన్నారు.

**సౌండ్ బైట్ – శిఖా గోయల్**

........ పిటిసీ – హైదరాబాద్

**నల్లగొండ – కోమటిరెడ్డి**

నల్లగొండను ఒక సాదాసీదా పట్టణం నుండి అత్యాధునిక 'మహానగరంగా' తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అందులో భాగంగానే నల్లగొండను కార్పొరేషన్‌గా మార్చుకున్నామన్నారు. ఈ అభివృద్ధి యజ్ఞంలో ప్రజల భాగస్వామ్యం చారిత్రాత్మకం కావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే శ్వాసగా పనిచేసే వారిని గెలిపించుకోవడం ఎంతో అవసరమన్నారు.

...........పిటిసీ - నల్లగొండ

**బీజేపీ రామచందర్ రావు – భద్రాద్రి కొత్తగూడెం**

రాష్ట్రంలోని పురపాలక సంఘాలు, కార్పోరేషన్లకు జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీకి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎన్, రాంచందర్ రావు అన్నారు. బీఆర్ఎస్- కాంగ్రెస్ పార్టీలు ఒకరికొకరు సహకారం అందించుకుంటూ, తమ వైఫల్యాలు, అవినీతి, అసమర్థ పాలనను కప్పిపుచ్చుకునేందుకు బిజెపిపై అనవసర విమర్శలు చేస్తున్నారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.... హైదరాబాద్ నాంపల్లిలోని రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదాన్ని కేవలం ఒక ప్రమాదంగా చూసి వదిలేయలేమని, రాష్ట్రాన్ని కుదిపేసిన పలు

కీలక కేసులకు సంబంధించిన హార్డ్‌డిస్క్‌లు, పెన్‌డ్రైవ్‌లు, డీఎన్ఏ రిపోర్టులు, వాయిస్ సాంపిల్స్, డిజిటల్ ఎవిడెన్స్.. ఇవన్నీ అక్కడే ఉండటం ఇప్పుడు అనేక సందేహాలకు తావిస్తోందని అన్నారు. అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**సౌండ్ బైట్ – రాంచందర్ రావు**

............ పిటిసీ – భద్రాద్రి కొత్తగూడెం

**కేటీఆర్ – వికారాబాద్**

తెలంగాణలో గత  బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అములు చేసిందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు ఆయన వికారాబాద్ జిల్లా తాండూరులో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు జరపడంలో ఘోరంగా విఫలమవుతోందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం  ఫించన్లు,  రైతు బంధు ఇవ్వడం లేదని, యూరియా అందించడం లేదని, కేసీఆర్ కిట్ పథకాలను అమలు చేయడం లేదన్నారు. ఆ పార్టీకి ఓట్లేసి మరో సారి మోసపోవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు.

...... పిటిసీ – వికారాబాద్

**వివేక్ వెంకట స్వామి - సిద్దిపేట**

బీఆర్ఎస్ పాలనలో దుబ్బాక అభివృద్ధి కుంటుపడిందని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈరోజు సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో మంత్రి వివేక్ వెంకటస్వామి మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు సన్నబియ్యం, రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల

పట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. దుబ్బాక మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

....... పిటీసీ – సిద్దిపేట

**సజ్జనార్ - రివార్డుల ప్రధానం**

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, అసాధారణ ప్రతిభ కనబరిచిన 1,446 మంది పోలీసు సిబ్బందికి నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ రివార్డులను అందజేశారు. నగర పోలీసు చరిత్రలో తొలిసారిగా ప్రవేశపెట్టిన 'ఎక్స్‌ట్రా మైల్' పురస్కారాలతో పాటు 'గుడ్ వర్క్ డన్' రివార్డులను ఆయన ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ... పోలీసు వృత్తి కేవలం విధి నిర్వహణ మాత్రమే కాదని, అదొక సామాజిక బాధ్యత గుర్తు చేశారు.

........ డెస్క్

**దామోదర రాజనరసింహ – సంగారెడ్డి**

అన్ని వర్గాల సంక్షేమం – రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు సాగుతుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. వికారాబాద్ జిల్లా ఆందోల్ – జోగిపేల పురపాలక సంఘాల ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నామని, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టామని, పేదలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటుగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేసి అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి జరుగుతుదన్నారు. పురపాలక సంఘాల్లో సత్వర ప్రగతి, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో పని చేయించుకొనే వారిని గెలిపించుకోవాలని కోరారు.

........ పిటిసీ – వికారాబాద్

**సిరిసిల్ల - పోలింగ్ సిబ్బంది**

మున్సిపల్  ఎన్నికల నిర్వహణ విధులు నిర్వహించే సిబ్బందికి ఈసారి క్యూఆర్ కోడ్ ద్వారా ప్రశ్నావళిని ఇవ్వడం జరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ తెలిపారు. ఆ ప్రశ్నావళిలో ఎన్నికల సిబ్బంది సమర్థత వెలుగు చూస్తుందని పేర్కొన్నారు.  న్నికల పరిశీలకుల సమక్షంలో ర్యాండ మైజేషన్ పూర్తయిందని,  మూడోసారి ర్యాండమైజేషన్ చేసిన తర్వాతే సిబ్బందికి పోలింగ్ కేంద్రాల కేటాయింపులు ఉంటాయని పేర్కొన్నారు.

.......... పిటిసీ – సిరిసిల్ల

**కొత్తగూడెం - ఖేలో ఇండియా**

ఖేలో ఇండియా ASMITA లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో అండర్ 14, అండర్ 17 బాక్సింగ్  బాలికల టోర్నమెంట్ ఈరోజు కొత్తగూడెంలో జరిగింది.  జిల్లా స్థాయి  సీఎం కప్ 2వ విడత పోటీల్లో భాగంగా CER క్లబ్ లో 13  క్రీడల్లో పోటీలను కూడా  నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లను కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారులు అత్యుత్తమ స్థాయిలో తమ ప్రతిభను  కనబరచాలని కోరారు.

.........పిటిసీ - కొత్తగూడెం